# WEC - MY CHOICE (2022 - 2023)

## ఆత్మస్థైర్యం పెంచుకోవాలి: విలాసిని




**నవతెలంగాణ-ధూల్‌పేట్**

విద్యార్థినిలు అవగాహనతో పాటు ఆత్మస్థైర్యం పెంచుకోవాలని మై ఛాయిస్ ఫౌండేషన్ కన్వీనర్ ఆనా విలాసిని అన్నారు. గృహహింస అవగాహన వారోత్సవం సందర్భంగా మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ సిటీ కళాశాలలో ప్రత్యేక సదస్సు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం, సమాజంలోను ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా ముందుకు సాగాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్.పి.బాల భాస్కర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినిలు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసించవచ్చుని, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు వారికి అండగా ఉంటారని అన్నారు. డబ్ల్యూఈసీ కన్వీనర్ డాక్టర్.శ్రీదేవి కమిటీ కార్యక్రమాలను వివరించారు. విద్యతో పాటు అనేక అంశాలలో సర్టిఫికెట్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అవధానం సుజాత నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు. మై ఛాయిస్ సభ్యులు రాహత్ విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నోత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలు గృహ హింసకు దూరంగా, ఒత్తిడికి దూరంగా జీవనం గడపాలని, తమ భావాలను అధ్యాపకులతో స్నేహితులతో పంచుకోవాలని, అనివార్యమైన సంఘటనలు జరిగినప్పుడు న్యాయపరమైన సహాయం తీసుకోవాలని తెలిపారు. డాక్టర్ నర్మద వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో నర్మద, వేదవతి, డాక్టర్.కృష్ణవేణి, డాక్టర్ ఝాన్సీరాణి తదితరులు అబ్బాయిలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు .